
మనం
కడప | అన్నమయ్య

## విరూపాక్షమ్మ తల్లి బోనాలలో విందులో మంత్రి మండిపల్లి



రాయచోటి ఆగస్టు 9(మనం న్యూస్) రాయచోటి నియోజకవర్గం, చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం బోరెడ్డిగారిపల్లిలో వెలసిన విరూపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతి నిధులు, ప్రముఖ రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. మంత్రి స్వగ్రామంలో ఏర్పాటు చేసిన విందులో జనసేన పార్టీ నేత, మాజీ జడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీ విరుపాక్షమ్మ బోనాల సందర్భంగా భారీ విందు

### రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో బారీ డిన్నర్

రాయచోటి 9(మనం న్యూస్): శ్రీ విరుపాక్షమ్మ బోనాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ విందు కార్యక్రమం నిర్వహించారు ఈ విందు కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పుంగనూరు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చల్లా బాబు రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జగన్మోహన్‌రాజు హాజరయ్యారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈఆత్మీయ విందులో పాల్గొనేం దుకు వేలాదిమంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. జనసందోహంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. వేలాది మందికి ఆత్మీయ ఆతిథ్యం.. భారీ విందుతో సందడిగా మారిన విరుపాక్షమ్మ బోనాల వేడుకలు

## పార్టీలు వేరైనా ప్రాంతాల అభివృద్ధికి పాటుపడాలి

### మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ

### మాజీ ఎమ్మెల్యేతో నాగోతు భేటీ



పెనగలూరు(ఆగస్టు 09),మనంన్యూస్:రాజకీయ పార్టీలు వేరైనా తాము ప్రాతినిత్యం వహిస్తున్న ప్రాంతాల అభివృద్ధి కి నాయకులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజంపేట మాజీ ఎమ్మెల్యే కొండూరు ప్రభావతమ్మ, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తెలిపారు. ఆదివారం పెనగలూరు మండలంలోని కొండూరు గ్రామంలో ఓ ప్రవేట్ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు విచ్చేసారు. మాజీ ఎమ్మెల్యే ప్రభావతమ్మ ను ఆమె నివాసం లో



నాగోతు రమేష్ నాయుడు కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ ఆనాటి రాజకీయాలకు. ఈనాటి రాజకీయాల మధ్య వ్యత్యాసం గురించి చర్చించు కున్నారు. రాజకీయాలకు అతీతంగా ఈ సమావేశం జరిగింది. జిల్లాలో చేయ వలసిన అభివృద్ధి గురించి చర్చించి ప్రభావతమ్మ మాట్లాడుతూ రాజకీయాలు స్నేహపూర్వకంగా హుందాతనంగా చేయాలన్నారు. పార్టీలు వేరు అయినా ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొండూరు విజయ్ రెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హిమగిరి, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు కోడూరు మల్లికార్జున, బిజెవైఎం నాయకులు శివ, పవన్, చరణ్ నాగేంద్ర పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్‌ను మరింత విస్తృత పరుస్తాం








### స్టార్ డోనర్ మ్యాగ్జైన్ ఎడిటర్ కొండూరు.శరత్‌కుమార్‌రాజు

రాజంపేట మనం న్యూస్ ఆగస్టు 9: రాజంపేట వాకర్స్ క్లబ్ కు లభించిన ఆదరణతో వాకర్స్ కల్బ్ ను మరింత బలంగా అన్ని ప్రాంతాలకు విస్తరింప జేయనున్నట్లు స్టార్ డోనర్ మ్యాగ్జేన్ ఎడిటర్ కొండూరు. శరత్ కుమార్ రాజు అన్నారు. కడప జిల్లా రాజంపేట వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ 40 సంవత్సరాల వేడుకలను స్టార్ డోనర్ మ్యాగ్జేన్ ఎడిటర్ కొండూరు శరత్ కుమార్ రాజు అధ్యక్షతన ఆదివారం శాన్వి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ రాజుమాట్లాడుతూ రాజంపేట క్లబ్ సభ్యులకు మెడికల్ కార్డులను త్వరలో అందజేయడం జరుగుతుందన్నారు. దీని మూలంగా ఏపీలోనే కాకుండా పక్క రాష్ట్రాలలో ఎం ఓ యు ఒప్పందం చేసుకున్న ఆసుపత్రులల్లో 30% వరకు వైద్య ఖర్చులను తగ్గించడం జరుగుతుందన్నారు. ఇంటర్ నేషనల్ ప్రెసిడెండ్ డాక్టర్ రవి రాజు మాట్లా డుతూ శరత్ కుమార్ రాజు వాకర్స్ క్లబ్ ను అభివృద్ధి చేయడంలో ఎంతో కీలక పత్ర పోషించారని, దీని మండలస్థాయిలో కూడా తీసుకోవాలని కోరారు.రాజంపేట వాకర్స్ క్లబ్ నుంచి శరత్ కుమార్ రాజు రికార్డు స్థాయిలో 150 మంది సభ్యులను చేర్పించగా, ఆయన స్పూర్తితో గుంటూరు వాకర్స్ క్లబ్ నుంచి 200 మంది పైగా సభ్యులను చేర్పించారని, దీన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని కోరారు. అందరి కోరిక మేరకు తాను ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా నియమితులైనట్టు వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మహిళా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ లక్ష్మీ,జిల్లా గవర్నర్ రామ చంద్రా రెడ్డి,ప్లాటినం డోనర్ మురళి కృష్ణా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్ రవిరాజు, వాకర్ విజయలక్ష్మి, వాకర్ మురళీ కృష్ణ,వాకర్ రామచంద్ర రెడ్డి, వాకర్ కొండూరు శరత్ కుమార్ రాజులను వాకర్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాకర్ సుబ్బరామరాజు, సెక్రటరీ వాకర్ కోనేటి రవిరాజు, ట్రెజరర్ వాకర్ మునికృష్ణ, వాకర్ పెంచలయ్య, వాకర్ వెంకటయ్య నాయుడు, కార్యవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## వైసిపి దీక్షలు, సమంజసం కాదు

### పార్టీ ఉనికి కోసమే దీక్షలు

### జనసేన పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ



సిద్ధవటం మనం న్యూస్ ఆగస్టు 9: రాష్ట్రంలో వైసిపి నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సమంజసం కాదని కేవలం వైసిపి పార్టీ ఉనికి కోసమే దీక్షలు చేస్తున్నారు తప్ప ప్రజల విశ్వనీయత కోల్పోయారని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంటు సమన్వయ కర్త,అతి కారి కృష్ణ తెలిపారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ఆకుల వీధిలో తన నివాసంలోఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నాయకులు చేస్తున్న దీక్షలు తమ ఉనికి కోసమే చేస్తున్నారు తప్ప ప్రజల విశ్వనీయత కోల్పోయారని ప్రభుత్వం 2025 లో నిర్వహించిన మెగా డీఎస్సీలో క్రీడాకోటాల్లో కానీ ఇతర కోటాలో కానీ ఎలాంటి అక్రమాలు అవకతవకలు జరగలేదన్నారు వైసీపీ నాయకులు కేవలం పబ్లిసిటీ కోసమే తమ పార్టీ ఉనికి కాపాడేందుకు నిరుద్యోగులను మోసం చేసేందుకు ఇలాంటి దీక్షలు చేస్తున్నారని ఆయన విమర్శించారు, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కొంతమంది వైసీపీ చేసిన దీక్షలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినా కూడా వీళ్లకు బుద్ధి రాలేదని ఇప్పటికైనా కుటీర రాజకీయాలు మానుకొని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని రాజంపేట జనసేన పార్లమెంటు సమన్వయకర్త అతి కారి కృష్ణ పేర్కొన్నారు

## విరూపాక్షమ్మ తల్లి బోనాల సందర్భంగా మంత్రి మండిపల్లి ఆధ్వర్యంలో విందు



రాయచోటి ఆగస్టు 9(మనం న్యూస్) రాయచోటి నియోజకవర్గం, చిన్నమండెం మండలం, పడమటికోన గ్రామం బోరెడ్డిగారిపల్లిలో వెలసిన విరూపాక్షమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖ రాజకీయ నాయకులు, రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గ టీ డి పి పార్టీ ఇంచార్జ్ ఒ ఎబుఖు చైర్మన్ ముక్క రూపానందరెడ్డి గారి తనయుడు ముక్క సాయి వికాస్ రెడ్డిఉన్నతాధికారులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.




## పోలేరమ్మ అమ్మవారికి విశేష పూజలు



సిద్ధవటం, ఆగస్టు9 మనం న్యూస్ : సిద్ధవటం దిగువపేట, బేల్దారి వీధి గ్రామంలో వెలిసిన గ్రామ దేవత పోలేరమ్మ అమ్మవారికి ఆదివారం విశేష పూజలు జరిగాయి. అమ్మ వారి మూలవిరాట్టుకు అర్చనలు, అభిషేకాలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. శాదా కుటుంబీకులు ఉద్యోగరీత్యా వ్యాపార రీత్యా వేరువేరు ప్రాంతాలలో ఉంటున్నారు వారందరూ కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మ వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు అనంతరం పోలేరమ్మ గుడి అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అక్కడికి వచ్చిన శాదా కుటుంబీకులు అభివృద్ధి చేస్తామని ఎవరికి తోచిన విధంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు అనంతరం సహాబంతి భోజనం ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు మాజీ సర్పంచ్ శాదా సుబ్బరాయుడు కుమారులు వెంకటసురేష్ శాదా మహేష్ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం రిటైర్డ్ బెటాలియన్ కమాండెంట్ సుబ్బరాయుడు హర్ష తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా దిలీప్ కుమార్



చిట్వేలి ఆగస్టు 9 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన యన్నారు దిలీప్ కుమార్ బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా చిట్వేలి శివాలయం నందు ఆదివారం బిజెపి నాయకులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మరియు జిల్లా కిసాన్ మోర్చా ఆదేశాలను అనుసరించి అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆదివారం ఈ ఎన్నిక జరిగింది. తదుపరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటూ సంస్థా గతంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటరెడ్డి, సుబ్బారాయుడు, సుబ్బారావు, చంద్రశేఖర్, లక్ష్మి, నిర్మలానంద లక్ష్మి, రైల్వేకోడూరు బిజెపి మండల అధ్యక్షులు సాయి శ్రీధర్, బాబు, ఆచారి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వై కోట అరుంధతి వాడలో తాగునీరు లేక అల్లాడుతున్న జనం

### తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలి

### వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



పుల్లంపేట ఆగస్టు 9 ( మనం న్యూస్):తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలం వైకోట అరుంధతి వాడలో పర్యటించిన నాగిపోగు పెంచలయ్య మాట్లాడుతూ నాలుగు రోజుల నుంచి వై కోట అరుంధతి వాడలో త్రాగునీరు లేక తాగునీటి ఎద్దడి నెలకొంది మంచి నీరు అందక స్థానిక ప్రజలుమహిళలు పిల్లలు తీవ్ర అవస్థలు పడుతున్నారు అని గ్రామంగ్రామస్తులువాపోతున్నారు రోజువారీ ఒక బిందె కోసం కాలినడకన వెళ్లి మంచినీరు కోసం చాలల్లో మోటర్ దగ్గరికి వెళ్లి తాగునీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడింది ఈ సమస్య గురించి పంచాయతీ అధికారులకు సంబంధిత నాయకులకు పలుమార్లు విన్నవించిన ఇప్పటివరకు ఏ ఒక్కరు స్పంది చేస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదు ఒక బిందె నీళు కోసం పొలాలలో ఉన్న బోరు దగ్గరికి పోయే నీరు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిసంబంధించిన అధికారులు స్పందించి తక్షణం ఆ ఊరి నీటి సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటూ వ్యవసాయ కార్మిక సంఘం (ఎఎఎబ ) నాయకులు నాగి పోగు పెంచలయ్య అందె సురేంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు





## బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర రూ.18లు కొనసాగించాలి

### ప్రభుత్వం ఐదు రూపాయలు సబ్సిడీ ఇవ్వాలి - రైతు సంఘాలు, సిఐటియు డిమాండ్

చిట్వేలీ ఆగస్టు 9 మనం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని నేతివారిపల్లెలో, వెంకటరాజుపల్లి, సిద్ధారెడ్డిపల్లి గ్రామాల బొప్పాయి రైతులతో సువాసి శివ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ నాయకులు, చంద్రశేఖర్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పందికాళ్ళ మణి హాజరయ్యారు. కలెక్టర్ సమక్షంలో నిర్ణయించిన 18 రూపాయల ధరణి, దళారులు ఒక వర్గం షేట్లతో కుమ్మక్కై, ఒక్క రూపాయి తగ్గించి 17 రూపాయలు నిర్ణయించడంతో, రైతు సంఘం సమ్మెకు పిలుపునిచ్చారు. విపరీతమైన డిమాండ్ ఉండటంతో, అక్రమ పద్ధతిలో రైతులను దోపిడీ చేయడానికి, దళారులు సమ్మె చేస్తున్న, దొంగ చాటుగా కొందరు బండ్లు పెట్టారని ఆరోపించారు. ఈ విషయం సిఐటియు రైతు సంఘ నాయకులు ఎమ్మార్వో, మార్కెటింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గేట్లు వేసి 18 రూపాయలు అమలు జరిగే విధంగా కృషి చేస్తామన్నారు. ధర తగ్గిస్తే, క్రిమినల్ కేసులు పెడతాం అన్న అధికారులు ఏమాత్రం చర్య తీసుకోలేదన్నారు. దళారులు మరోపక్క శాంతియుతంగా సమ్మె జరుగుతుంటే, పోలీసుల ద్వారా బలవంతంగా లారీలు పంపించడం అన్యాయం అన్నారు. నేడు పెట్టుబడికి కనకనంగా, 20 రూపాయలు ధర పెంచి ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కూడా మామిడి రైతులు మాదిరి, కనీసం ఐదు రూపాయలు బొప్పాయి రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బొప్పాయి రైతులు గిట్టుబాటు ధర కోసం, ప్రభుత్వం నిర్ణయించిన 18 రూపాయలు కొనసాగింపుగా రైతుల సమ్మె కొనసాగించాలని రైతు సంఘం సంపూర్ణ మద్దతిస్తుందని. సోమవారం నియోజకవర్గం రైతులందరూ రైల్వేకోడూరు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ రైతు సంఘం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేతివారిపల్లికి చెందిన గుండయ్య యాదవ్ గౌరవ అధ్యక్షులుగా, అధ్యక్షులుగా సువాసి శివ, ప్రధాన కార్యదర్శిగా ఎద్దల సుబ్బ నరసయ్య, ఉపాధ్యక్షులు, గరిక రామచంద్ర, దాదిరెడ్డి శివారెడ్డి, సహాయ కార్యదర్శి, చౌదరి రెడ్డి ఈశ్వర్ రెడ్డి, తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. వెంకట్రాజుపల్లికి చెందిన రైతు సంఘం కమిటీ అధ్యక్షులుగా బొచ్చు రామచంద్ర యాదవ్, ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడిశెట్టి మహేంద్ర, ఉపాధ్యక్షులుగా పార్ల రాజేష్, బొచ్చు శంకర్ సహాయ కార్యదర్శిగా, కోక్కంటి శివశంకర్, తదితరుల్ని ఎన్నుకున్నారు. సిద్ధారెడ్డిపల్లి కన్వీనర్ గా మణి, కో కన్వీనర్ గా బత్తల సుబ్రహ్మణ్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### నియోజకవర్గఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు



రాజంపేట ఆగస్టు 9 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి,అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన నాయకులపై ఉందని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం రాజంపేట మండలం,తాళ్లపాక గ్రామం నందు పర్యటిస్తూ గ్రామ పార్టీ నాయకులతో చమర్తి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయంతో ఐక్యంగా ముందుకు సాగుతూ ప్రజా సమస్యలు గుర్తించి పరిష్కారంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు.పార్టీ నాయకులకు అన్ని విధాల అండగా ఉంటానని చమర్తి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు /మార్కెట్ వైస్ చైర్మన్ చెంగల్ రాయుడు/మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు /గ్రామ అధ్యక్షులు లక్ష్మీ నరసరాజు / జవ్వాజి మోహన్/రమేష్ నాయుడు/ ఉద్దండం సుబ్రహ్మణ్యం /ఎర్రంరాజు రాజశేఖర్ రాజు/బి.వెంకట్రామయ్య / జయసింహా/ జగదాభి పాండురాజు / క్లస్టర్ ఇంచార్జ్ రాజేంద్ర / రోసి రాజు /తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మెగా నేత్ర చికిత్స శిబిరం







రాయచోటి మనం న్యూస్ ఆగస్టు 9: స్థానిక హరినాథ వీధి నందు ఉన్న రాయచోటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఈరోజు తిరుపతి అరవింద్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేయడము జరిగిందని అధ్యక్షులు లయన్ రామాంజ నేయరెడ్డి తెలియజేశారు అనంతరం డాక్టర్ లక్ష్మీప్రసాద్ గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారు రాయచోటి పట్టణం నందు చాలా సేవా కార్యక్రమాలు చేస్తూ లయన్స్ జిల్లాలో మంచి గుర్తింపు పొందిందని అలాగే ఇక్కడ జరిగే నేత్ర చికిత్స శిబిరాన్ని ఉపయోగించుకొని ప్రతి నెల రెండవ వారం అధిక సంఖ్యలో వచ్చి కంటికి ఏ సమస్య లేకుండా చూసుకోవాలని తెలియజేశారు అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి, ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన మిక్కిలినే ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో కంటి చూపుతో ఇబ్బంది పడకుండా అందరూ బాగుండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని ప్రజలందరూ ఉపయోగించుకొని ఏ ఇబ్బంది లేకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 118 మంది కంటి పరీక్షలు చేయడం జరిగింది. 25మందికి చుక్కలాలు ఉన్నందు వలన వారిని ఆపరేషన్ నిమిత్తం తిరుపతి కీ తీసుకొని పోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు లయన్ అశోక్‌రెడ్డి లయన్ శివారెడ్డి వి నారాయణరెడ్డి ఎం మురళి రెడ్డి కార్యదర్శి ఇందాద్ మరియు తిరుపతి అరవింద్ హాస్పిటల్ బృందం హరి పాపులర్ షో కంపెనీ సిబ్బందిపాల్గొన్నారు

## జాతరలు మన సంస్కృతికి ప్రతిబింబాలు

### శ్రీశ్రీశ్రీ ముత్తు మారెమ్మ జాతరలో యల్లటూరు







నందలూరు మనం న్యూస్ ఆగస్టు 9: జాతరలు మన హిందూ సాంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు, సంస్కృతికి ప్రతిబింబాలని జనసేన పార్టీ నేత మాజీ జడ్పిటిసి యల్లటూరు శివరామరాజు అన్నారు. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వెలసిన శ్రీశ్రీశ్రీ ముత్తు మారెమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరతరాలుగా కొనసాగుతున్న జాతరలు మన పూర్వీకుల ఆచారాలను భావితరాలకు అందించే వారధులని పేర్కొన్నారు. ఇటువంటి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ముత్తు మారెమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలు పెద్ద ఎత్తున అమ్మవారికి పొంగళ్ళు చెల్లించి భక్తి భావం చాటుకున్నారు. ఈ జాతర మహోత్సవ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, గొబ్బిళ్ళ సుబ్బరాయుడు, జనసేన నేతలు వై కోట యానాదయ్య, తిప్పాయపల్లి ప్రశాంత్, ఆకుల చలపతి, మాడపూరి శ్రీరాములు, సుమన్ రాజు, రుద్ర సాయిరాజు, సోమశేఖర్, సురేంద్ర, తోపాటు ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్, వెంకటరమణ మొదలియార్లు, శ్రీరామ్ కిరణ్ కుమార్, దినేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.